నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 07 మే 2024 | పేజీలు 10

మీ ఓటుతోనే నియోజకవర్గ

# అభివృద్ధి సాధ్యం

యువతకు ఉజ్వల భవిష్యత్తు

సూపర్ సిక్స్ పథకాలతో విప్లవాత్మక మార్పులు

టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం నియోజకవర్గంలో సోమవారం టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్ తో ముఖాముఖి**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** సైకోపాలనకు స్వస్తి పలకాల్సిన సమయం ఆసన్నమైందని టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు అన్నారు. కూటమి మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చేవరకు ప్రతి నెల రూ.3000లు నిరుద్యోగ భృతి, 20 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. మహిళలకు పెద్దపీటవేసేలా ఎన్నో సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో చేర్చడం జరిగిందన్నారు. ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు ఎన్డీఏ కూటమితోనే సాధ్యమని చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని ప్రస్తుతం రాష్ట్రానికి ఆయన నాయకత్వం మరింత అవసరమని ఈ విషయాన్ని ప్రజలంతా గుర్తించి కూటమి పార్టీ

మిగతా 03 ▸▸



# పెన్నాలో ఇసుక బకాసురులు

## దర్జాగా ఇసుక దందా

### అక్రమార్జనలో అధికార పార్టీ నేతలు



**అనంతపురం మేజర్ న్యూస్ :** రెండేళ్ల క్రితం పెన్నానదిలో భారీ వరదనీటికి పెద్దఎత్తున ఇసుక తిన్నెలు ఏర్పడ్డాయి. పెన్నా ఇసుకకు డిమాండ్ పెరగడంతో ఇసుక బకాసురుల కన్ను పడింది. ఎలాగైనా ఇసుకను తరలించి సొమ్ము చేసుకోవాలని అధికా ర పార్టీ నాయకులు పతకం రచించారు. అక్రమార్జనకు తెరలేపారు. ఇదే అదునుగా భావించిన అధికారపార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు పక్క జిల్లాకు చెందిన మంత్రి అండదండలు పుష్కలంగా ఉన్నాయని, ఆ మంత్రి బంధువర్గమంటూ సంబంధితాధికారులకు ముడుపులు ముట్టజెప్పి అడ్డు తప్పించారు.

04 పేజీలో



శిథిలావస్థలో

# లెప్రసీ వార్డు

## ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కుమంటూ వ్యవహరిస్తున్న రోగులు

- పట్టించుకోని వైద్యాధికారులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

**అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న లెప్రసీ వార్డు పరిస్థితి అధికారుల నిర్లక్ష్యంతో దౌర్భాగ్యాన్ని తలపిస్తోంది. జిల్లాలో లెప్రసీని రూపుమాపుతామని ఇటీవల ప్రతిజ్ఞలు చేసి మానవహారాలు నిర్వహించి ఊదర కొట్టిన అధికారులు నగర పరిధిలోని జిల్లా కేంద్రంలో ఉన్న ఏకైక లెప్రసీ వార్డ్ దుస్థితి కనీసం ఎరుగని పరిస్థితిల్లో ఉన్నారు.**

## అధ్వాన్నంగా మారిన వార్డు

- ఇటీవల పెచ్చులూడిన సీలింగ్
- తప్పిన పెను ప్రమాదం



02

కొన్ని రోజుల క్రితం లెప్రసీ వార్డులోని సీలింగ్ ఊడిపడి రోగుల ప్రాణాల మీదకు వచ్చిన ఘటన జరిగినా అధికారులకు కనువిప్పు కలగలేదు. కనీసం ఆ వైపు కూడా చూడని అధికార యంత్రాంగానికి పెచ్చులూడిన సంఘటన తెలియదని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.



సత్యకుమార్‌ను

# ఆదరించండి

### ఎన్ సి డి గ్రూప్స్ అధినేత పిల్లేటి లోకేష్ కుమార్ పిలుపు

**అనంతపురం , మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ను తమ ఓటుతో ఆదరించండి అని ఎన్సిడి గ్రూప్స్ అధినేత పిల్లేటి లోకేష్‌కుమార్ పిలుపునిచ్చారు. ధర్మవరం నియోజ కవర్గ పరిధిలో ఆయా గ్రామాలలో ఆయన సోమవారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు డమ్మీ ఈవీఎంల నేతృత్వంతో ఈవీయంలో వరుస సంఖ్య నాలుగులో కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రజలకు ఓటు వేసే విధానంపై కూడా అవగాహన కల్పించారు. బిజెపి అభ్యర్థి సత్యకుమార్‌ను చూపిస్తూ తమ అమూల్యమైన ఓటుతో ఆదరించాలని పిలుపునిచ్చారు. కమలం గుర్తు ను ప్రజలకు తెలియజేస్తూ ఆయన ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా

మిగతా 02 ▸▸



సొంత మండలానికి కూడా ఏమీ చేయలేని

# అసమర్థుడు ప్రకాష్ రెడ్డి

### ఒక్కసారి ఓటు వేసి తప్పు చేశారు.. మళ్లీ ఆ తప్పు చేయవద్దు

### జగన్ రెడ్డికి ఓటు వేస్తే మీ భూములు మాయమవుతాయి

### ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు

### పరిటాల సునీత అభివృద్ధి చేసినా ఎందుకు ఓడించారు.. : పార్థసారథి

**రాప్తాడు, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తన సొంత మండలానికి కూడా ఏమీ చేయలేని అసమర్థుడని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్యే తోపుదుర్తి సొంత మండలం ఆత్మకూరులో భారీ జన స్పందన మధ్య పరిటాల సునీత ప్రచారం సాగింది. మండల పరిధిలోని బి.యాలేరు, మదిగుబ్బ, మదిగుబ్బ తండా, రంగంపేట, సనప, వేపచెర్ల, వేపచెర్ల ఎగువ తండా, వేపచెర్ల దిగువతండా తదితర ప్రాంతాల్లో అమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో పరిటాల సునీతకు పూల వర్షం కురిపిస్తూ, గజ మాలలతో స్వాగతం పలికారు. ఆమె రోడ్ షోలతో పాటు ఇంటింటికీ వెళ్తూ ప్రచారం నిర్వహించారు. కూటమి విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు.

మిగతా 04 ▸▸



08

**ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్**

బహ్మారథం పడుతున్న నియోజకవర్గ ప్రజలు

కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్

## 8న ఏపీ ఈసెట్ పరీక్ష..

అభ్యర్థులు నిర్ణీత సమయానికి హాజరు కావాలి...

ఏపీ ఈసెట్ చైర్మన్ ఆచార్య జి.వి.ఆర్ శ్రీనివాసరావు

04

అనంతలో

# నాలుగవ వికెట్ ఔట్

### ఎలక్షన్ కమిషన్ మరో అధికారిపై వేటు

### డిఐజి పై బదిలీ వేటు వేసిన ఎలక్షన్ కమిషన్

### ఎన్నికల విధులనుంచి తప్పించాలని ఆదేశాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో మరో అధికారి అవుట్ అయ్యాడు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు పోలీసు శాఖ డిఐజీని బదిలీ చేస్తూ సోమవారం ఉదయం ఎన్నికల కమిషన్ ఉత్తర్వులను జారీ చేసింది. అనంతపురం జిల్లా నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్, శనివారం అనంతపురం నగర డి.ఎస్.పి లను బదిలీ చేయగా సోమవారం అనంతపురం డిఐజి అమ్మిరెడ్డిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఏకంగా ఆయనను కూడా ఎన్నికల విధుల నుంచి తొలగించాలని ఉత్తర్వులలో ప్రత్యేకంగా నమోదు చేశారు. దీంతో అనంతపురం పరిధిలో నాలుగవ వికెట్ అవుట్ అయింది.



## ఆర్డిటి సెట్ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ఇంటర్మీడియట్లో ప్రవేశానికి నిర్వహించే ఆర్డీటీ సెట్ ప్రవేశ పరీక్షకు 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆ సంస్థ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మోహన్ మురళీ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 500 పైన మార్కులు సాధించిన విద్యార్థులు ఆర్డీటీ సెట్ పరీక్షకు అర్హులన్నారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ఆర్డీటీ ఫీల్డ్ ఆఫీసుల్లో దరఖాస్తులు అందజేయాలన్నారు.

## సత్యసాయి మాతృమూర్తి జయంతి వేడుకలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి మాతృమూర్తి శ్రీ ఈశ్వరమ్మ జయంతి వేడుకలను శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సత్య సాయి తన అవతారాన్ని ప్రకటించిన బాల వికాస్ క్షేత్రం నుంచి పట్టణంలో ఈశ్వరమ్మ, శ్రీ సత్య సాయి చిత్రపటాలతో విద్యార్థులు ప్రదర్శన చేపట్టారు. అనంతరం శ్రీ సత్య సాయి మందిరంలో గురుదేవులకు అష్టోత్తర మహా మంగళహారతి, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కావించారు. తదుపరి సాయంత్రం మందిరంలో ఈ సత్యసాయి గురు చరణ భజన, బాల వికాస్ విద్యార్థులచే పలు సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సత్యసాయి నివాసమితి భక్తమండలి, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని పాతూరులో విద్యుత్ షాక్ తో నగరంలోని ఇందిరా నగర్ కు చెందిన శంకర్ అనే వ్యక్తి మృతి చెందాడు. పాతూరు లో విద్యుత్ పనులు చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగిలి పైనుంచి కింద పడ్డాడు. దీంతో స్థానికులు అతనిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చంద్రబాబును కలిసిన యువనాయకులు ఉమర్ ముక్తియార్, తొండపు నాటి రమేష్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా నగరంలో నిర్వహించిన ప్రజా గళం సభలో పాల్గొనేందుకు వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అందులో భాగంగా మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ చమన్ సాబ్, రమీజా బేగం కుమారుడు డాక్టర్ ఉమర్ ముక్తియార్, ఆర్టీసీ మాజీ గౌరవ అధ్యక్షులు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు తొండపునాటి రమేష్ లు పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీలో యువతకు సముచిత స్థానం ఉంటుందని, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురం లోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు చెక్క భానుతేజ గీతిక 3వ పెళ్లి రోజు సందర్భంగా, వారి కుటుంబ సభ్యులు సహకారంతో అన్నదానం చేశారు. ఇవాళ దాదాపు 300 మందికి అన్నదాన చేయడము ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చిరంజీవి కవిన్ ఆదిత్య, ఓబుళపతి, సుబ్బారావు, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

## వ్యక్తి కనబడుటలేదు





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ కి చెందిన వెంకటరామరాజు అనే 73 ఏళ్ల వయస్సున్న వ్యక్తి ఈనెల 4వ తేదీన ఇంటి నుంచి వాకింగ్ అని వెళ్లి తిరిగి రాలేదని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. వైట్ బనియన్ వైట్ పంచవేసుకొని ఉన్నట్లు వారు తెలిపారు. ఎవరికైనా కనిపించిన క్రింద నెంబర్ కి మనోహర్ 9849484346 తెలియజేయగలరని కోరారు.

## శిథిలావస్థలో లెప్రసీ వార్డు

▸▸ మొదటి పేజీ తరువాయి



### బిక్కుబిక్కుమంటూ రోగులు

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న లెప్రసీ వార్డులో పదిమంది వరకు రోగులు ఉంటున్నారు. అత్యంత దయనీయ పరిస్థితిలో అక్కడి వ్యవహారం ఉంటుంది. కనీస పర్యవేక్షణ లేకుండా వారికి కనీస సౌకర్యాలను కూడా కల్పించకుండా అధికార యంత్రాంగం చేతులు దులుపుకుంటున్నారు. అక్కడ ఉంటున్న రోగులు ఆసుపత్రి ప్రాంగణంలో అక్కడక్కడ పెట్టే ఆహారాన్ని తింటూ తమ రోజులను గడిపేస్తున్నారు. సాధారణంగా వారు ప్రజలలో మమేకమైతే వారి ద్వారా ఇతరులకు వ్యాధి సోకే ప్రమాదం ఉందని పెద్ద ఎత్తున నివారిస్తున్నా వారు లెక్కచేయకుండా జనజీవన స్రవంతి లో యథేచ్ఛగా తిరిగేస్తున్నారు. వారికి అడ్డు అదుపు లేకపోవడంతో తిండి కోసం కనీస సౌకర్యాల కోసం బయట తిరిగే పరిస్థితి నెలకొంది. అడ్డు చెప్పే అధికారులు పర్యవేక్షించే అధికారులు సైతం నిద్రావస్థలో ఉండడంతో వారికి ఈ దుస్థితి నెలకొంది.

### సిబ్బంది వ్యవహారం అంతంత మాత్రమే

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న లెప్రసీ వార్డు పరిధిలో ఉద్యోగులు పర్యవేక్షణ చేయాల్సి ఉంది కానీ వారు కేవలం చుట్టపు చూపుగా వ్యవహరిస్తూ కాలాన్ని గడిపేస్తున్నారు. రాత్రి సమయాల్లో డ్యూటీ చేసేవారు కనీసం చూద్దామన్నా కూడా కనిపించరని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపంతో సిబ్బంది ఇష్టానుసారంగా తమ వ్యవహారాన్ని కొనసాగిస్తున్నారు. దీంతో అక్కడి రోగులకు కనీస అవసరాలు కూడా తీర్చలేని దుస్థితిలో ఉండడంతో ఉన్న కొద్దిపాటి రోగులు కూడా ఇక్కడ ఉంటే తమ ప్రాణాలు గాలిలో కలిసి పోతాయని భావించి భయంతో తమ ఊర్లకు పరుగు పెట్టారు. నిద్రా వస్థను మాని, అధికార యంత్రాంగం ఇప్పటికైనా చొరవ చూపి లెప్రసి వార్డుకు మోక్షం కలిగించాలని పలువురు కోరుతున్నారు.

## వైద్య విధాన పరిషత్ కమీషనర్‌ను... కలిసిన మెడికల్ సర్వీస్ అసోసియేషన్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అనంతపురం పర్యటనలో భాగంగా విచ్చేసిన వైద్య విధానం పరిషత్ కమిషనర్ సరళ ను ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసినట్లు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేపల్లి పామన్న, జిల్లా అధ్యక్షులు ఎస్ ఎం డి షఫీ తెలిపారు. సోమవారం వైద్య విధాన పరిషత్ కమిషనర్ సరళ ను కలిసిన ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధు లు ఆమెకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. వైద్య ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమెకు వివరించి వాటిని పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఏపీ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్ వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందిన సంఘంగా కమిషనర్ కు తెలిపారు. వైద్య విధాన పరిషత్ కమిషనర్ సరళ వారి సమస్యలకు సానుకూలంగా స్పందించి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు సుబ్రహ్మణ్యం, వేణుగోపాల్, హాజీవలీ, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోండి

**- ఎంపీపీ పెద్దన్న, ఎంపీడీవో సుబ్బరాజు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలోని పలు గ్రామాలలో వేసవికాలాన్ని దృష్టిలో ఉంచు కొని త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పెద్దన్న, ఎంపీడీవో సుబ్బరాజు అధికారులకు సూచిం చారు. మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు సోమవారం ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సుబ్బరాజు మాట్లాడుతూ పింఛన్లు లబ్ధిదారుల కు ఎలాంటి ఇబ్బందులు పడకుండా గ్రామ సచివాలయ సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ లతో కలిసి ప్రతి ఇంటింటికి వెళ్లి పింఛన్ లబ్ధిదారులకు 98 శాతం పింఛన్లు ను పంపిణీ చేశారని ఉపాధి హామీ కూలీలకు ఎండలు ఎక్కువగా ఉన్నందున అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు అలాగే అధికారులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ రామాంజనేయులు, వైస్ ఎంపీపీ పుష్పావతి, సింగల్ విండో అధ్యక్షుడు బి. శివలింగప్ప, సర్పంచులు రామిరెడ్డి, పురుషోత్తం, రమేష్ ఎంపీటీసీలు ప్రసాద్ వీరబొమన్న, విద్యుత్ శాఖ అధికారి గంగాధర్ పంచాయతీ సెక్రటరీలు జగదీష్, శ్రీరాములు, ఉమాదేవి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యకుమార్‌ను ఆదరించండి

▸▸ మొదటి పేజీ తరువాయి



పలువురు బిజెపి పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు కొనసాగాయి. ప్రతి గ్రామంలోనూ విశేషంగా ప్రచారం నిర్వహిస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. ఓటింగ్ వేసే విధానంలో కూడా వారికి అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున గ్రామాలలో ఆయన పర్యటించారు.

## వాహనాలు తనిఖీ చేసిన అధికారులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అధికారుల ఆదేశాలు మేరకు సాదారణ ఎన్నికలు - 2024 నిర్వహణలో భాగంగా, సోమవారం మండలం లోని ఎఫ్ఎస్టి వారి అధ్వర్యంలో రామసాగరం నుండి కళ్యాణదుర్గం చెక్ పోస్ట్ దగ్గర వాహనాలను తనిఖీ లు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో/ ఎంసిసి అధికారి సుబ్బ రాజు, పోలీసు కానిస్టేబుల్ రామాంజనేయులు వీడియో గ్రాఫర్ సత్యనారాయణ పాల్గొనడం జరిగినది.

## టీడీపీ అభ్యర్థికి మద్దతుగా వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన 15 కుటుంబాలు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తూమకుంట గ్రామంలో అదే గ్రామానికి చెందిన పలువురు టీడీపీ పార్టీలో చేరినారు. చెన్నకేశవులు, లింగప్ప, తిమ్మప్ప, బాబుల ఆధ్వర్యంలో చెన్నయ్య, గౌరమ్మ, రమేష్, హనుమక్క, మారుతి, గోపి, తిప్పేస్వామి, నాగప్ప, చెన్నక్క, శ్రీనివాసులు, వీరేష్, శేఖరప్ప, తిప్పేస్వామి, ఎస్ చెన్నయ్య, వెంకటేషులు వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీకి మద్దతుగా తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకుని తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. వారందరికి అలిమినేని పసుపు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

## 12న కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో ఆది శంకరాచార్యుల జయంతి వేడుకలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం ఒకటవ రోడ్డులోని శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయ ప్రాంగణం శ్రీ శారద శంకరాచార్యుల సన్నిధిలో జగద్గురువులు శ్రీశ్రీశ్రీ ఆది శంకరాచార్యుల జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు బ్రాహ్మణ ఉపనయన సేవా సంఘం కార్యదర్శి శివరాం తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటలకు శారద శంకరాచార్యుల మూల విగ్రహాలకు అభిషేకం, పూజా కార్యక్రమాలు 7:30 గంటలకు ఒకటవ రోడ్డు రెండవ రోడ్డులో నగరోత్సవం, ఉదయం 9:30 గంటలకు మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే

# వాటర్‌ట్యాంక్ కట్టిస్తా

### ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు

**ప్రజల దాహార్తిని తీర్చడమే మా ఎజెండా**

**ప్రజల రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైనది**

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం ఎమ్మెల్యే గా గెలుపొందిన వెంటనే డి హీరే మండల పరిధిలోనీ మడవన హల్లి, లింగంపల్లి గ్రామంలో ప్రజలు దాహార్తిని తీర్చడానికి ఓవర్ ట్యాంక్ నిర్మిస్తానని రాయదుర్గం తెలుగుదేశం కూటమి అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని ఎన్నికల ప్రచారంలో మడవనహల్లి, లింగ మనహల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ప్రజల సమస్యలు తెలుసుకున్న కాలువ శ్రీనివాసులు, త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన వెంటనే ప్రజల దాహార్తాన్ని తీర్చడమే మా ఎజెండాగా పనిచేస్తామని కాల్వ శ్రీనివాసులు అన్నారు. ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి అయిన నన్ను గెలిపించడానికి ప్రజలు ఉత్సాహంతో ఉన్నారన్నారు. ప్రజల రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైనదని కాల్వ శ్రీనివాసులు అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్న అధికార వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకుండా, పత్రిక ప్రకటనలకే పరిమితమైందన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి రాష్ట్రం అభివృద్ధి నోచుకోలేక, వెనకబడి ఉండడం బాధాకరమన్నారు. అనుభవజ్ఞుడైన తెలుగుదేశం అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రజలు స్వచ్ఛందంగా త్వరలో ఎన్నుకుంటున్నారని కాల్వ శ్రీనివాసులు అన్నారు. రాయదుర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం అభ్యర్థి అయినా నన్ను గెలిపించాలని ఆ గ్రామ ప్రజలను ఆయన వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, నాగలి రాజు, మురిడి ఆనంద్ రెడ్డి, ఓబులాపురం తాయప్ప, బసవరాజ్, హీర్దేహాల్ సీనప్ప, మడేనహల్లి మాజీ సర్పంచ్ హనుమంతు, జాజురకల్ గోవిందరెడ్డి, వెంకటస్వామి, హనుమంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, టిడిపి కార్యకర్తలు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మీ ఓటుతోనే నియోజకవర్గ

# అభివృద్ధి సాధ్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు గత టిడిపి హాయంలో కోట్లాది రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలియజేశారు రాష్ట్ర అభివృద్ధి కోసమే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు భారతీయ జనతా పార్టీ జనసేనతో పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు. త్వరలో ఏర్పడనున్నది కూటమి ప్రభుత్వమేనని తెలిపారు ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తారని తెలిపారు సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన పథకాలు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నాయని తెలిపారు ముఖ్యంగా మహిళల కోసం ఎన్నో పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. ఏడాదికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు జగన్ రాజ్యస పాలన నుంచి మరో 7 రోజుల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో స్వేచ్ఛ లభిస్తుందని తెలిపారు జగన్ 5 ఏళ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలకు చెందిన అనేక పథకాలను తుంగలో తొక్కిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనాని అన్నారు జగన్ ప్రకటించిన హామీలలు కనీసం 30% కూడా అమలు చేయకుండా పోవడమే కాకుండా ప్రజాధనాన్ని లూటీ చేశారని ఆరోపించారు జగన్మోహన్ రెడ్డికి ఓటు వేస్తే రాష్ట్ర ప్రజలకు గొడ్డలివేటు తప్పదని రక్తం పంచుకు పుట్టిన చెల్లెలే బహిరంగ సభలో చెప్పుకుంటున్న విషయాన్ని ప్రజలందరూ గుర్తించి రానున్న ఎన్నికల్లో టిడిపి బిజెపి జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించి రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు నియోజకవర్గంలోని టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలందరూ బేధాభిప్రాయాలు లేకుండా కష్టపడి పనిచేసి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించాలని ప్రజలను కోరారు.

# నీళ్లు తీసుకువచ్చి ప్రజలకు మంచి చేస్తాం

### ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో లో అమిలినేని



**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కుందుర్పి మండలం మందలపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారనికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి ఘజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదం వల్లే కళ్యాణదుర్గం ప్రాంతానికి జీవనాడి అయిన బీటీపీ కాలువ పనులు ఆలస్యం అయిందని, తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఆయన్ని ఒప్పించి కాలువ పనులు వేగవంతంగా కుందుర్పి బ్రాంచ్ కేనాల్ పూర్తి చేసి ఈ ప్రాంతంలోని అన్ని చెరువులకు నీళ్లిచ్చి ప్రజలకు మంచి చేస్తామని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు నిర్మించి ప్రజలకు ఇబ్బంది లేకుండా, సూపర్ సిక్స్ పథకం ద్వారా ఇంటింటికి కుళాయి వేయించి తాగడానికి నీరు అందించి సమస్య తొలగిస్తా, గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించి, అలాగే గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించి అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అందుకు మే 13న ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, కుందుర్పి మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప గ్రామంలో

# పోలీసుల కవాతు

### ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి

**ఉరవకొండ రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ శివ**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామం లో ఎస్సీ కాలనీ, బెలుగుప్ప టౌన్లో సోమవారం ఏపీఎస్పీ పోలీసులచే ఫ్లాగ్ మార్చ్ (కవాతు) నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, బెలుగుప్ప ఎస్ఐ శివ, ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ, టౌన్ లో కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణం లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వయం గా వినియోగించేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజలకు భరోసా కల్పించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, అల్లర్లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రిజర్వాయర్‌ను

# కృష్ణాజలాలతో నింపుతా



**ఎన్నికల ప్రచార రోడ్ షోలో అమిలినేని**

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండలం పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల రోడ్ షో కు వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపిస్తూ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రిజర్వాయర్ కోసం ఎస్టిమేషన్ వేశారని తెలిసింది. తప్పకుండా టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రీసర్వే చేయించి కుందుర్పి బ్రాంచ్ కేనాల్ పూర్తిచేసి ఈ ప్రాంతంలోని అన్ని చెరువులకు నీళ్లిచ్చి ప్రజలకు కళ్లలో ఆనందం చూస్తాం అన్నారు. చంద్రబాబు నాయుడుని కలసి ఇక్కడ రిజర్వాయర్ మంజూరు చేయించి కృష్ణజలాలతో సాగు, తాగునీటి కష్టాలు తీరుస్తానని భరోసా ఇచ్చారు. అలాగే గ్రామీణ రోడ్లను కూడా పూర్తి స్థాయిలో తారురోడ్లు నిర్మించి అందరికి సౌకర్యవంతంగా ఉండేలా చూస్తా, నేను అక్రమాలు చేయడానికి రాలేదు ఈ ప్రాంతం అభివృద్ధి చేయడానికి వచ్చాను. అభివృద్ధి చేసి చూపిస్తానని, సూపర్ సిక్స్ పథకం ద్వారా ఇంటింటికి కుళాయి వేయించి తాగడానికి నీరు అందించి సమస్య తొలగిస్తానని, గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించి, అలాగే గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించి అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అందుకు మే 13న ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకుఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలనిలి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు,టీడీపీ మండల కన్వీనర్ ధనుజయ, మాజీ జడ్పీటీసీ మల్లికార్జున, కుందుర్పి మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ, నాయకులు పెద్ద నరసింహప్ప, మల్లికార్జున కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

**Format C-1**

*(For candidate to publish in Newspapers, TV)*

**Declaration about criminal cases**

*(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)*

Name and address of candidate : NALLANI RAMESH NAIDU, D.No: 15-1223, Sanjeev Nagar, 2nd road, Tadipatri, Anantapur Dist-515411

Name of Political Party : ANDHRA RASTRA PRAJASAMITI PARTY
Name of Election : ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY AND LOK SABHA
Name of Constituency : TADIPATRI-151 & ANANTAPURAM-19 PARLAMENT

I NALLANI RAMESH NAIDU , a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No | Name of the Court | Case No. and dated | status of case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) |
|---|---|---|---|---|
| i) | Civil First Class Megistrate court, Tadipatri | Crime No: 854/2020, Tadipatri town, police station, Tadipatri | pending | U/S 147, 148,307,506, R/W 149 IPC & occured on 26.12.2020 at 15:00Hrs Wrongfully restrained the center, Tadipatri Town and reported in the P.S A1 to A20 were Wrongfully restrained the public also violated the 30 police act. |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No | Name of the Court | Name ofCourt &date(s) of order(s) | Description of offence (s) & punishment imposed | **Maximum Punishment Imposed.** |
|---|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable | **Not Applicable** |

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, Loksabha MPs mention the election concerned in place of name of constituency.

## వైసీపీకి భారీ షాక్..

**– బురుగుపల్లి సర్పంచ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరిక**

**– పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్**



కదిరి, మేజర్ న్యూస్ : వైసిపికి కదిరి రూరల్ మండలంలో షాక్ మీద షాక్ తగులుతోంది. ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతి నిధులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టిడిపిలోకి వలస బాట పడు తున్నారు. మరోవైపు వైసీపీ ప్రభుత్వ వ్యతి రేక విధానాల పట్ల విసుగు పోయిన సొం త పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు టిడిపిలోకి వలస బాట కొనసా గుతూనే ఉన్నది. సోమవారం కదిరి రూరల్ మండల్ పరిధిలోని బూరు గుపల్లి సర్పంచ్ భాస్కర్ తో పాటు వాలంటీర్ వైసీపీ నాయకులు, కార్య కర్తలు పెద్ద ఎత్తున టిడిపిలోకి చేరారు. పార్టీలో చేరిన వారందరికీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పార్టీ కండు వాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మీడియా తో కంది కుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబో తున్నదని నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా గెలబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉన్నారు.

## పెన్నాలో ఇసుక బకాసురులు



▸▸ మొదటి పేజీ తరువాయి

అధికారుల అండ కూడా లభించడంతో పేట్రేగిపోయారు. ఇష్టారాజ్యంగా దర్జాగా ఇసుక అక్రమ రవాణాకు శ్రీకారం చుట్టారు. ఈ తంతు రెండు మండలాలు, రెండు గ్రామాల నడుమ రెండు హిటాచీలు, ఒక ఎక్స్ కవేటర్, దాదాపు 30 టిప్పర్లతో రాత్రింబవళ్లు ఇసుకను తరలిస్తూ సొమ్ము ఆర్జిస్తున్నారు. మంత్రివర్గంలోని ఓ పెద్ద మంత్రి పేరు చెప్పడంతో చుట్టుపక్కల గల రైతులు, ఆయా గ్రామాల ప్రజలు సైతం నోరుమెదపలేని పరిస్థితి ఏర్పడింది. ఇలా అక్రమ ఇసుక తరలింపుతో అధికార పార్టీ నాయకులకు మూడు పువ్వులు.. ఆరు కాయలుగా ఆదాయం విరాజిల్లుతోంది. ఇక్కడి నుంచి ఇసుక జిల్లాలోని ప్రముఖ పట్టణాలతో పాటు పక్క రాష్ట్రంకు తరలిపోతోందన్న విమర్శలు లేక పోలేదు. వైసీపీ నాయకులు స్వప్రయోజనానికే ప్రాధాన్యత ఇచ్చారని పలువురు మండిపడుతున్నారు. రాష్ట్రంలో ఎన్నికల హడావిడిలో యంత్రాంగం ఉండడంతో వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణాకు పాల్పడడం విశేషం. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది వేసవిలో మండిపోతుంటే భూగర్భ జలాలు రోజు రోజుకు అడుగంటిపోతున్నాయి. ఇలాంటి తరుణంలో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణాకు పాల్పడడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాస్తో కూస్తో ఉన్న భూ గర్భ జలాలు అడుగంటిపోతే పెన్నా పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు సైతం దాహం కేకలు వేయాల్సిందేనని మండిపడుతున్నారు.

## 8న ఏపీ ఈసెట్ పరీక్ష..

**అభ్యర్థులు నిర్ణీత సమయానికి హాజరు కావాలి...**

**ఏపీ ఈసెట్ చైర్మన్ ఆచార్య జి.వి.ఆర్ శ్రీనివాసరావు**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా మండలి అద్వర్యంలో జేఎన్టీయూఏ ఏపీ ఈసెట్ పరీక్షను ఈనెల 8వ తేదిన నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మే నెల 13 వ తేదిన సాధారణ ఎన్నికల దృష్ట్యా వివిధ రాజకీయ పార్టీలు ప్రచార కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు కొన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయాలు కలిగే అవకాశం ఉండటం వల్ల అభ్యర్థులు కొద్దిగా ముందుగానే బయలుదేరి సరైనా సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సిందిగా ఏపిఈసెట్ 2024 చైర్మెన్ ఆచార్య జి.వి.ఆర్. శ్రీనివాస రావు, కన్వీనర్ ఆచార్య పి.ఆర్. భానుమూర్తి విజ్ఞప్తి చేశారు.





## సొంత మండలానికి కూడా ఏమీ చేయలేని

# అసమర్థుడు ప్రకాష్ రెడ్డి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి పార్థసారథి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఆత్మకూరు మండలానికి గతంలో తాను ఎంతో అభివృద్ధి చేశానని అయినా.. 2019 ఎన్నికల్లో నాకు ఓటు వేయలేదన్నారు. నాకంటే బాగా ప్రకాష్ రెడ్డి ఏదో చేస్తారని ఓటు వేశారని.. మరి మీకు ఏం మంచి జరిగిందో చెప్పాలన్నారు. ఒ?క అసమర్థున్ని, అవినీతి పరున్ని, దౌర్జన్య పరున్ని మీరు ఎన్నుకున్నారు. అందుకే ఈ ఐదేళ్లు ప్రజలకు కష్టాలు ఎదురయ్యాయన్నారు. ఈ ఐదేళ్లలో చెరువులకు నీరు ఎందుకు ఇవ్వలేదో.. రిజర్వాయర్లు ఎందుకు పూర్తి చేయలేదో సమాధానం చెప్పే ధైర్యం ఉందా అని నిలదీశారు. పైగా అన్ని చెరువులు నింపానని గొప్పలు చెప్పుకుంటా రన్నారు. అభివృద్ధి చేయకపోగా.. ఇష్టానుసారం, భూదోపిడీలు, మట్టి మాఫియాలకు తెరలేపారన్నారు. వారి వ్యవహారంతో విసిగిపోయిన వైసీపీ నాయకులు టీడీపీలో చేరితే వారిపై దాడులకు తెగపడుతున్నారన్నారు. ఇలాంటి వ్యక్తిని శాశ్వతంగా ఇంట్లో కూర్చోపెట్టాలని ఆమె పిలుపునిచ్చారు. మరోవైపు ఎంపీ అభ్యర్థి పార్థసారథి జగన్ సర్కార్ తో పాటు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ఐదేళ్ల పాటు సునీత మంత్రిగా ఉండి ఎంతో అభివృద్ధి చేస్తే.. మీరు మాత్రం ప్రకాష్ రెడ్డికి ఓటు వేసారన్నారు. వాలంటీర్లు వైసీపీ నాయకుల ఉచ్చులో పడవద్దని.. టీడీపీ వస్తేనే మీకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఎంతో అవసరమని పార్థసారథి అన్నారు.

### జగన్ రెడ్డికి ఓటు వేస్తే మీ భూములకు గ్యారెంటీ లేదు.. పరిటాల సునీత

జగన్ రెడ్డికి ఓటు వేస్తే మీ భూములకు గ్యారెంటీ లేదని పరిటాల సునీత అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను ఇక్కడ తీసుకొచ్చారన్నారు. ఈ చట్టాన్ని ఓ వైపు అమలు చేస్తూనే ఇంకా మార్గదర్శకాలు విడుదల చేయలేదంటూ బుకాయిస్తున్నారని ఫైర్ అయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో గత ఐదేళ్లలో రాజకీయ కక్షలు, వైరుధ్యాలు పెంచారని.. తమ పార్టీలోకి రాలేదనో, తమ మాట వినడం లేదనో, ఇతర కారణాలతో ఉద్దేశపూర్వకంగా గిట్టనివారి భూములపై అవతలిపక్షం వివాదాలు రాజేశారన్నారు. ఇది రాప్తాడు నియోజకవర్గంలో మరింత ఎక్కువగా ఉంటుందన్నారు. ఇలాంటి సమయంలో ఇలాంటి చట్టాలు వస్తే.. రాజకీయ కక్షలకు వాడుకునే ప్రమాదం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల భూ మాఫియా ఏంటనేది.. ఇప్పటికే అందరికీ తెలిసిందన్నారు. అలాంటిది ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం పూర్తి స్థాయిలో వస్తే.. సామాన్యుల భూములకు గ్యారెంటీ ఉండదన్నారు. దీనిపై ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు.

## శాంతి భద్రతలను అనుక్షణం పర్యవేక్షించాలి

### – పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఎన్నికల ప్రక్రియను ఉన్నతమైన బాధ్యతగా భావించాలని ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా ఆదేశిం చారు. సోమవారం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో సాధారణ ఎన్ని కలు – 2024 సంసిద్ధతపై జిల్లా ఎన్నికల సాధారణ, పోలీసు పరిశీల కులు, ఎన్నికల వ్యయ పరిశీలకులు, జిల్లా కలెక్టర్అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి, అడిషినల్ ఎస్పీలు, డిఎస్పీ లతో సమీక్ష నిర్వహించారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు అన్బుకుమార్, జనరల్ అబ్జర్వర్ దీపక్ రామచంద్ర తివారి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రిథమ్ భద వినాయక్, అమితా కుమార్,అడిషనల్ ఎస్పీ విష్ణు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించిన సంసి ద్ధతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికలను సజావుగా, పారద ర్శకం గా నిర్వహించాలని తద్వారా భావితరాలకు మంచి సమాజాన్ని అందిం చిన వారమవుతామన్నారు. జిల్లాలో ఒక పార్లమెంట్, 7 అసెంబ్లీ నియోజక వర్గాలలో 16,56, 775మంది ఓటర్లు ఉన్నారన్నారు. 85 సంవత్సరా లు పైబడిన వారు 8372 ఉన్నారని, ఎన్నారై లు 20 మంది ఉన్నార న్నారు. ఎన్నికల కోసం 1852పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామ ని, 7 మంది రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు 2019, ఏపీవోలు 2019, ఓపిఓలు 8073 మంది, మైక్రోఅబ్జర్వర్లు 420 మంది ఉన్నారు. 85% వెబ్ కాస్టింగ్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది.హిందూపురం మండల పరిధిలోని మల్గూర్ లో ఉన్న బిట్ కళాశాల నందు మడకశిర, హిందూపురం, పెనుగొండ, కదిరి అసెంబ్లీ నియోజక వర్గాలకు కౌంటింగ్ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గం అనంతపు పట్టణంలోని ఎస్ఎస్ బిఎన్ కళాశాలలో రిసెప్షన్ సెంటర్ నిర్వహించడం జరుగుతుంది. కౌంటింగ్ ప్రక్రియ జెఎన్టియు విశ్వవి ద్యాలయంలో నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు సజావుగా, స్వేచ్ఛగా నిర్వహించేం దుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటు న్నామన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు 356 ఉన్నాయని, పోలీసు, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి 4534 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నా రు. ఎన్నికల రోజు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్ట్ లను ఏర్పాటు, సీజర్స్ నమోదు, వాహనాల తనిఖీ, కమ్యూనికేషన్ ప్లాన్ తదితర వాటిని పవర్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సహదేవుడు, ధర్మవరం, పెనుగొండ, కదిరి, హిందూపురం, పుట్టపర్తి డీఎస్పీలు పాల్గొన్నారు.

## రాణి నగర్‌లో జనసేన టిడిపి విస్తృత ప్రచారం...

### ప్రజల్లోకి పవన్ కళ్యాణ్ ఆశయాలు సూపర్ సిక్స్, పథకాలు...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలను శిరసా వహిస్తూ... జనసేన జిల్లా అధ్యక్షులు అర్బన్ ఇంచార్జ్ టి సి వరుణ్ సూచనలతో అనంతపురం రాణి నగర్ లో సోమవారం సాయంత్రం జనసేన నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా అనంతపురం కూటమి పార్లమెంట్ అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణ, అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్ తో కలిసి ఇంటింటికి వెళ్లి చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. జై జనసేన జై టిడిపి నినాదాలతో హోరెత్తించారు. కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని తెలిపారు. కార్యక్రమంలో జనసేన జిల్లా సహాయ కార్యదర్శులు అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, జనసేన సీనియర్ నాయకులు ఏం.సి.బాలన్న (అడ్వకేట్) నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, రొల్ల భాస్కర్, హుస్సేన్ దరాజ్ భాష, నగర కార్యదర్శిలు కుమ్మర మురళి, సంపత్, నగర సహాయ కార్యదర్శులు వల్లం శెట్టి వెంకటరమణ, ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, మధు, వీరమహిళలు దాసరి సరిత, మంజుల, నాయకులు పవనిజం రాజు, రహీం భాష, శ్రీరామ్, క్రాంతి, సల్మాన్, బాబ్జాన్, హీద్ధూ, నజీమ్, విజయ్ రాయల్, గోవర్ధన్, ప్రసాద్ అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీని వీడి వైసీపీలో చేరిన నాయకులు



కదిరి, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సౌమ్యుడు, మంచి మనసున్న బిఎస్ మక్బూల్ నాయకత్వంపై నమ్మకంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను నెరవేర్చేందుకు నియోజ కవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుం టున్నారు. సోమవారం తనకల్లు మండలం పరిధిలోని టీ.సదుం పంచాయతీ బిసిని వారిపల్లి గ్రామా నికి చెందిన పి షరీఫ్ ఖాన్ ఆధ్వర్యంలో రమణప్ప, శ్రీనివాసులు, రం గప్ప, జనార్ధన్, చలపతి, నాగరాజు, నాగరాజు తదితరులు వైఎస్ ఆర్సిపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ కండువా వేసి పార్టీలోకి సాధారంగా ఆహ్వా నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపే దల అభివృద్ధి కోసం తపన పడుతున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభంజనంలో తెలుగుదేశం పార్టీ అడ్రస్ గల్లం తవ్వడం ఖాయమన్నారు. అదేవిధంగా కదిరి నియోజకవర్గంలో బిఎస్ మక్బూల్ నాయకత్వాన్ని బలపరుస్తూ వారి గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలి పారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస నాయుడు, నాయకులు సంజీవరెడ్డి, భక్తవత్సల రెడ్డి, అమూల్ రెడ్డి పాల్గొన్నారు.

# ఓట్ల కోసమే ల్యాండ్ టైటిల్ యాక్ట్ తెరపైకి

**– కోర్టులో ఉన్న యాక్ట్‌పై చంద్రబాబు, నారా లోకేష్ ప్రసంగాలు?**
**– వైకాపా లీగల్ సెల్ నాయకులు విమర్శ**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఓట్ల కోసమే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, అతని తనయుడు నారా లోకేష్ బాబు పదే పదే ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను తెరపైకి రైతులను రెచ్చగొట్టి లబ్ది పొందాలని చూస్తున్నారని వైకాపా లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు సుదీంద్రనాథ్, జిల్లా అధ్యక్షులు ఉమాపతి, కార్యదర్శి నాగన్న విమర్శించారు. సోమవారం స్థానిక వైకాపా జిల్లా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ల్యాండ్ టైటిల్ యాక్ట్ అనేది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్తం చట్టం అన్నారు.ఇది రాష్ట్రంలో ఈ యాక్ట్‌ను అమలు చేయాలని కేంద్రం చెబితే ఏపీలో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇక్కడ రైతులకు ఇబ్బందులు తలెత్తుతాయని చెప్పారన్నారు. అయితే మీ రాష్ట్రంలో రైతులకు అన్యాయం జరగకుండా, రాజ్యాంగ న్యాయ సూత్రాలను పాటించి అమలు చేయాలని కేంద్రం చెప్పిందన్నారు. అందులో భాగంగానే సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ల్యాండ్ టైటిల్ యాక్ట్ అమలు చేస్తామని ప్రకటించారన్నారు. దీనిపై రాష్ట్ర హైకోర్టులో కేసు నడుస్తున్నా, ఈ చట్టంపై పూర్వపరాలు ఇంకా పూర్తి కాలేదని, ఈ చట్టంపై బయట వ్యాఖ్యలు చేయవద్దని కోర్టు చెప్పినప్పటికి, రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు, లోకేష్‌లు పదే పదే ల్యాండ్ యాక్ట్‌ను ప్రస్తావిస్తున్నారన్నారు. ఈ యాక్ట్ అమలులోకి వస్తే రైతులకు భూముల రక్షణ ఉండదని, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భూములు లాక్కుం టారని పదే పదే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఈ యాక్ట్‌ను తెచ్చింది కేంద్రం లో బీజేపీ అని, రాష్ట్రంలో ఆ పార్టీతో పొత్తుపెట్టుకున్న చంద్రబాబు, నారా లోకేష్‌లు ఎందుకు ఈ యాక్ట్‌ను విరమించుకోవాలని ప్రశ్నించలేదని వారు సూటిగా ప్రశ్నించారు.

# అభివృద్ధి..సంక్షేమం టీడిపితోనే సాధ్యం

**– టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్**

నల్ల చెరువు, మేజర్ న్యూస్ : అభివృద్ధి, సంక్షేమం టీడీపి వలన సాధ్యం అని కదిరి టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మద్ది మడుగు, తవళం మర్రి, పంతులచెరువు, ఉబిచెర్ల పంచా యతీ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటింటా తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిం చారు. కందికుంట కు ఇంటింటా అపూర్వ స్వాగతం లభించింది. ప్రజలును పలకరిస్తూ వారి సమస్యల్ని వింటూ ఎన్నికల ప్రచా రంను నిర్వహిం చారు. కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రఅభివృద్ధి సాధ్యం అని, రాష్ట్రా న్ని అవినీతి కంపుతో భ్రష్టు పట్టించా రని, ఒక్క చాన్స్ పేరుతో అధిలం ఎక్కి ప్రజల్ని మోసం చేసిన మోస పూరిత ముఖ్య మంత్రి జగన్ అని మహిళా మణులు అండగా ఉంటూ చంద్ర బాబు చాలా పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. ఐటీ రంగాన్ని ప్రవేశ పెట్టి ఇంతో మంది జీవి తాల్లో వెలుగులు నింపారని, ఈ అవినీతి ప్రభుత్వం ను తరిమి కోట్టాలని, ఓటు రూపం లో తగిన బుద్ధి చెప్పాలని తెలిపా రు. సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ రాజశేఖర్, మాజీ కన్వీనర్ శివారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, మాజీ ఎంపీపీ మాబు సాబ్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అశ్వర్థ నాయుడు, సర్పంచులు జొన్న హర్ష వర్ధన్ నాయుడు, నాగరాజు, నాసు నరసింహులు,మాజీ సింగల్ విండో ప్రెసి డెంట్ ఎద్దుల అంజినప్ప, కిరణ్, నాగరాజు, రమేష్, లక్ష్మీపతి, యువ నాయకులు సానె హరినాథ్ రెడ్డి, మిట్టపల్లి నీలకంఠ రెడ్డి, యనమల హరినాథ్ రెడ్డి, గుత్తా ప్రసాద్, సతీష్ రఘునాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట రమణ, మైనార్టీ నాయకులు ఫయాజ్ ఖాన్, త్రిలోక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం : పల్లె సింధూర రెడ్డి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల అభివృద్ధి తెదేపా అధినేత చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని, పుట్టపర్తి ఉమ్మడి అభ్యర్థిని పల్లె సింధూర రెడ్డి పేర్కొ న్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తుమ్మ లకుంట్ల పల్లి, వెంకటాపురం, ఇనగలూరు, మరికొన్ని గ్రామాల్లో ప్రచార కార్యక్ర మాన్ని కొనసాగించారు.. నాయకులు, కార్య కర్తలు ఆమె ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థిని పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఓటర్లను కోరారు. ఈ ప్రాంతంలో రైతుల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే,193 చెరువుల కు నీరు తెస్తామని తద్వారా రైతులకు మేలు జరుగుతుం దన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో తనకు భారీ మెజార్టీతో గెలిపిం చాలని అభ్యర్థించారు. అంతకుముందు కుంట్ల పల్లి దండు మారమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



సర్పంచ్ శివ శంకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, బిజెపి నాయకులు రంగారెడ్డి, అశ్వర్థప్ప, వెంకటేష్ నాయుడు, రాజారెడ్డి, నారపరెడ్డి, అంజి, మైనారిటీతో పాటు ఆయా గ్రామాల్లోని నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# స్ట్రెచ్చర్లు లేక రోగుల అవస్థలు!!

**– పట్టించుకోని ఉన్నతాధికారులు**
**– గంటల తరబడి వేచి చూసి వారే రోగులను తరలించుకుంటున్న వైనం**
**– ఆసుపత్రిలో ఏమి జరుగుతోంది?**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో స్ట్రెచ్చర్లు లేక రోగుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. ఆదివారం సాయంత్రం ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన కూడేరు మండల కేంద్రం లోని నారాయణ అనే వ్యక్తి గ్రామంలో చిన్న పాటి ఘర్షణ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో ఆసుపత్రికి చేరుకున్నాడు. పరీక్షించిన వైద్యులు అతనికి సిటి స్కాన్ రాశారు. 6:30 గంటలైనా సంబంధిత సిబ్బంది స్రెచ్చర్లు లేవంటూ, సిబ్బంది బిజీగా ఉన్నారు అంటూ నిర్లక్ష్యం వహించారు. దీంతో ఓపిక నశించిన అతని కుమారుడు శివ ఆరున్నర గంటల సమయంలో రోగిని క్యాజువాలిటీ నుంచి సిటీ స్కాన్ వరకు భుజాల మీద ఎత్తుకొని వెళ్ళాడు. ఇంత దౌర్భాగ్యమైన పరిస్థితి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉందంటూ తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేశాడు. తాను కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడినే కానీ, ఇక్కడ పరిస్థితి ఇలా ఉంటుందని తనకు తెలియదంటూ తీవ్ర



ఆగ్రహం వ్యక్తం చేశాడు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం అందించకుండా చోద్యం చూస్తున్నారా ? అంటూ వారిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డాడు. ఇలా వ్యవహరిస్తే పేదలకు రోగం ఎలా నయం అవుతుందంటూ తీవ్ర ఆవేదన చెందాడు. సిటీ స్కాన్ కు చేరుకున్న అనంతరం అర్ధగంటకు వైద్య సిబ్బంది స్ట్రెచ్చర్‌తో అక్కడికి చేరుకున్నారు. అక్కడ ఉన్న ఓ వైద్యుడు ఇలా వ్యవహరించరాదంటూ ఉచిత సలహాను అందించాడు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల కాలంలో ఇలాంటి సంఘటనలు పెద్ద ఎత్తున చోటుచేసుకున్నా యంటూ తీవ్రస్థాయిలో విమర్శలు ఎదురవుతున్నాయి.

# విస్తృతంగా దుద్దుకుంట అపర్ణరెడ్డి ప్రచారం

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి 9వ వార్డులో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం ఆమె ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చేసిన నియోజకవర్గ అభివృద్ధి గురించి తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేసిన అభివృద్ధి, సంక్షేమమే వైసీపీ గెలిపిస్తారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్ ఎమ్మెల్యేగా దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఎన్నిక అయితే రాష్ట్ర అభివృద్ధి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి వైసిపి పార్టీని గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయి గీతా రెడ్డి, చెరువు భాస్కర్ రెడ్డి, అవార్డు కౌన్సిలర్ అనిత, మహిళా నాయకురాళ్ళు కూడా చైర్ పర్సన్



లక్ష్మీ నరసమ్మ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, సాయి లీల రెడ్డి, కవితా రెడ్డి, తదితర మహిళలు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకులాలో ఇంటర్ ప్రవేశాలకు మెరిట్ లిస్ట్ విడుదల

**– ఎంపికైన విద్యార్థులు 9వ తేదీ లోపు ఆయా గురుకులాల్లో చేరాలి – ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి మురళీకృష్ణ**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:అనంతపురము, సత్యసాయి జిల్లాలలోని ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం తరగతి ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు పొందిన మార్కులు, సీట్ల సంఖ్యను ఆధారంగా అడ్మిషన్ సెలక్షన్ లిస్ట్ ను తాడేపల్లి, గుంటూరు కార్యాలయం విడుదల చేసినట్లు ఉమ్మడి జిల్లాల కో ఆర్డినేటర్ ఏ. మురళీ కృష్ణ సోమవారం ప్రకటన లో తెలిపారు. అనంతపురము జిల్లాలోని 720 సీట్ల కోసం 720 మంది విద్యార్థులు, సత్య సాయి జిల్లాలోని 400 సీట్ల కోసం, 400 విద్యార్థులు ఎంపిక జరిగిందని ఆయన తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసం ఎంపికైన విద్యార్థుల సమాచారమును దరఖాస్తు సమయంలో ఇచ్చిన మొబైల్ నెంబర్ లకు అందించామని తెలిపారు. ఆయా గురుకులాలు ప్రిన్సిపాల్ ను సందర్శించి, అడ్మిషన్ కు కావలసిన డాక్యుమెంట్లతో, 09 మే 2024 లోపు అడ్మిషన్ ను కంఫర్మ్ చేసుకోవాలని తెలిపారు. చివరి తేదీ తరువాత వచ్చిన అడ్మిషన్ లు పరిగణించబడవన్నారు. మెరిట్ లిస్ట్ లో తరువాతి విద్యార్థులకు సీట్ కేటాయించబడున్నారు. దరఖాస్తు సమయంలో తల్లిదండ్రులు స్వయంగా ఇవ్వబడిన గురుకులాలు ఆప్షన్ వరుస క్రమంలో మార్కుల ఆధారంగా సీట్లు కేటాయించారన్నారు. వేరే గురుకులం లో సిట్ ట్రాన్స్ఫర్ లకు అవకాశము లేదన్నారు.

## దోచుకుని దాచుకోవడానికే

# ధర్మవరం ఎమ్మెల్యేగా సత్యకుమార్ పోటీ

**- రూ.వందల కోట్లు కలెక్షన్ చేసుకుంటాడు... ఎన్నికల తరువాత కనిపించడు**

**- మోసకారి, బ్లాక్‌మెయిలర్ సత్యకుమార్‌కు ఓటుతో బుద్ధి చెప్పండి**

**-ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు భాస్కర్ నాయుడు విజ్ఞప్తి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ధర్మవరం బీజెపీ, జనసేన, టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ ఎన్నికల్లో నిలబడి ఎమ్మెల్యేగా గెలవడానికి ఇక్కడికి రాలేదని, కేవలం ఎన్నికల పేరుతో డబ్బు దోచుకుని దాచుకోవడానికే ఇక్కడ పోటి చేస్తున్నారని, సత్యకుమార్ ఒక కలెక్షన్ కింగ్ అని మాజీ ఉపరాష్ట్రపతి బావమరిది వెంకట నాయుడు ఆరోపించారు. ఎన్నికల తరువాత సత్యకుమార్ ధర్మవరంలో ఉండడని... ఎక్కడ ఉంటాడో కూడా తెలియదని... ఫోన్ కూడా ఎత్తడని.... అలాంటి వ్యక్తికి ధర్మవరం నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేసి గెలిపించవద్దని భాస్కర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సత్యకుమార్ ప్రొద్దుటూరులో జన్మించాడని, మదనపల్లెలో చదువు పూర్తి చేసుకున్నాడని, ఎప్పుడు కూడా ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్‌లో పనిచేయలేదని, ఎలాంటి సంబంధాలు కూడా లేవన్నారు. వెంకయ్యనాయుడు వద్ద సత్యకుమార్ తొలుత పీఏగా పనిచేశాడని, తరువాత వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా ఎన్నికైనప్పుడు ఓఎస్డీగా పనిచేశారన్నారు.




ఆ సమయంలో ఆయనపై అనేక ఆరోపణలు రావడంతో సత్యకుమార్‌ను ఓఎస్డీగా తొలగించాలని కేంద్రం నుంచి ఉపరాష్ట్రపతికి ఫోన్ రావడంతో వెంటనే సత్యకుమార్‌ను తొలగించారన్నారు. నిరుద్యోగిగా మారిన సత్యకుమార్ వెంకయ్య నాయుడుపై ఒత్తిడి తెచ్చి బీజెపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవి తెప్పించుకున్నారన్నారు. అతని కులం కూడా బీసీ కాదని... అతినిది ఓసి కులమని,జన్మదిన సర్టిఫికెట్ చూస్తే తెలిసిపోతుందన్నారు. సత్యకుమార్ మర్డర్ కేసుల్లో జైలు జీవితం కూడా గడిపాడని, అనేక నేర ఆరోపణలు ఉన్నాయన్నారు. అతనికి విలువలు, పార్టీ కోసం పనిచేయాలని లేదని కేవలం డబ్బు సంపాధనే ధ్యేయమని, తిన్నింటి వాసాలు లెక్కపెట్టే రకమన్నారు. ధర్మవరం ప్రజలు ధర్మం వైపు ఉంటారని, ఇలాంటి అసత్యకుమార్‌ను గెలిపిస్తే ప్రశాంతంగా ఉన్న ధర్మవరం నియోజకవర్గంలో అశాంతి, అలజడులు, నేరాలు పెరిగిపోతాయని, ప్రజలు ఆలోచించి ఓటు ద్వారా సత్యకుమర్‌కు బుద్ధి చెప్పి ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు.

# వైసీపీ చేసిన భూకుంభకోణాలను నిగ్గుతేలుస్తాం

**- సత్యకుమార్ యాదవ్**

**ధర్మవరం మేజర్ న్యూస్.** ఎమ్మెల్యే కేతిరెడ్డి భూ కుంభకోణాలను నిగ్గు తేల్చి చట్టపరంగా చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎన్ డి ఏ ఉమ్మడి ధర్మవరం అసెంబ్లీ అభ్యర్థి సత్తి కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ధర్మవరం మండలంలోని పలు గ్రామాలలో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. నిమ్మలకుంట పల్లెతో మొదలై ప్రతి గుండెను తడుతూ, ప్రతి సమస్యను వింటూ సీ.సీ.కొత్తకోట, పోతులనాగేపల్లి,కనంపల్లి,తుంపర్తి,మోటుమర్ల,కత్తెవారికొట్టాల,రేగాటి పల్లి,ముచ్చురామి మరియుసీతారాంపల్లి గ్రామాల్లో సోమవారం ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ మరియు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి కోట్లాది రూపాయల కుంభకోణాలకు పాల్పడిన వైసీపీ నాయకులను వదిలిపెట్టేదిలేదని ధర్మవరం నియోజకవర్గ ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తుంపర్తి గ్రామ రైతులు తమ గ్రామంలో జరిగిన భూ కుంభకోణం గురించి సత్య కుమార్ యాదవ్ తో మొరపెట్టుకున్నారు. సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ పేదలకు ఇంటి స్థలాల పేరిట రైతుల నుండి కేవలం ఎకరా ఐదు లక్షల రూపాయల చొప్పున తక్కువ ధరకి కొనుగోలు చేసి సెంటు ఐదు నుండి పది లక్షల రూపాయల వరకు అమ్ముకుని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కోట్లాది రూపాయలు వెనకేసుకున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలోని అన్ని మండ



లాల్లో ఇదే పద్ధతిలో భూకంభకోణాలు జరిగాయని ఇందులో కేతిరెడ్డి వాటా ఎంతో, సీఎం జగన్మోహన్ రెడ్డి వాటా ఎంతో చెప్పాలన్నారు. ధర్మవరం చెరువు సమీపంలో పేద ఎస్సీ రైతుల నుండి బలవంతంగా భూములు రాయించుకుని గుర్రాల కొండ ఏర్పాటుచేసిన కేతిరెడ్డి ఆఖరుకు చెరువుని కూడా కబ్జా చేశాడని చెప్పారు. పేద ప్రజల పొట్టలు కొట్టిన ఈ అవినీతి ఎమ్మెల్యే ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే చేసిన అవినీతి సొమ్మును కట్టిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి టిడిపి టిడిపి జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముచ్చురామకృష్ణ, వరదరాజులు, నాగేందర్ రెడ్డి, డాక్టర్ దలవాయి కుల్లయప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వంతోనే రాష్టాభివృద్ధి

**- బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్**

**హిందూపురం మేజర్ న్యూస్:-** ఎన్డీఏ కూటమి టిడిపి బిజెపి జనసేన ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని హిందూపురం అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ఆదర్శ కుమార్ వెల్లడి.ఈనెల 13న జరగబోయే ఎన్నికలలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి శాసనసభ అభ్యర్థి నందమూరి బాలకృష్ణకి అలాగే పార్లమెంట్ అభ్యర్థి బికె పార్థసారథికి మద్దతుగా సోమవారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో అదేవిధంగా హిందూపురం మండల పరిధిలోని చౌలూరు పంచాయతీ రామచంద్రపురం, కోరుట్లపల్లిలో ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆదర్శ్ మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇల్లు చేకూర్చాలని ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా హిందూపురం అసెంబ్లీకి దాదాపు 12 వేల ఇల్లు కేటాయించడం జరిగింది. అలాగే రాష్ట్రంలో ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి ఇవ్వాలని సంకల్పంతో మోడీ జల్జీవన్ మిషన్ ద్వారా నిధులు కేటాయిస్తున్న పంచాయతీలకు నిధులు అందిస్తున్న ఈ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేయకుండా ఐదేళ్లు గడుస్తున్నా కనీసం 50 శాతం ఇళ్లకు కొళాయి అందవల్ల, పరిస్థితుల్లో ఉందన్న విషయాన్ని ప్రజలకు



వివరించడం జరిగింది. స్థానిక రైల్వే రోడ్డును మూడు సంవత్సరాల కిందట రోడ్డు వైండింగ్ పేరుతో బిల్డింగులను పడగొట్టింది. కానీ ఇప్పటివరకు రైల్వే రోడ్డులో రోడ్డు కానీ కాలువలు గాని నిర్మించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్న విషయాన్ని ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుకే శాసనసభ అభ్యర్థికి, అలాగే పార్లమెంట్ అభ్యర్థికి ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్, ఉపాధ్యక్షుడు వరప్రసాద్, జిల్లా కార్యదర్శి తిరుమలేష్, దివాకర్ నాయుడు, క్రిష్టప్ప, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, వెంకటరామిరెడ్డి, పాత లింగప్ప, రవిశంకర్, సూరి అవులప్ప, శ్రీకాంత్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## గిరిజన బాలికల

# పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలోనీ ఆంధ్ర ప్రదేశ్ గిరిజన బాలికల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంబించినట్లు ప్రిన్సిపల్ విజయ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. 3వ తరగతి ఎస్టి -32, ఎస్సీ-5, బీసీ-2, ఓసి-1, 4వ తరగతి ఎస్టి- 35, 5వ తరగతి ఎస్టీ-31, 6వ తరగతి ఎస్టీ- 22, 7వ తరగతి ఎస్టీ-11, 8వ తరగతి ఎస్టీ - 8, 9వ తరగతి ఎస్టీ -18 సీట్లు ఖాళీలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

## కసముద్రం ఎన్నికల ప్రచారంలో

# దుద్దు కుంట శ్రీనివాస్ రెడ్డి

**అమడగూరు, మేజర్ న్యూస్ :** సత్య సాయి జిల్లా సాధకుడు, పుట్ట పర్తి అభివృద్ధి సాధ కుడు, బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని గెలిపి ద్దాం.. అభివృద్ధికి బాట లు వేద్దాం అం టూ ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి



సోదరుడు శ్రీనివాస్ రెడ్డి పేర్కొ న్నారు. సోమవారం కసముద్రం గ్రామ పంచాయతీ పరిధి లోని చెర్లోపల్లి, కస ముద్రం, కంచనగా రిపల్లి తదితర గ్రామాల్లో దుద్దుకుంట శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. అంతకుము నుపు దుద్దుకుంట శ్రీనివాస్ రెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు భారీగా స్వాతం పలికి గ్రామాల్లోకి ఆహ్వా నించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి ఇంటిం టికి వెళ్లి సంక్షేమ రథసారథి జగనన్న ను.. పుట్టపర్తి అభి వృద్ధి సాధకుడు శ్రీధర్ అన్నను మరోసారి ఆశీర్వదించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈనెల 13న జరిగే ఎన్నిక లలో ఫ్యాన్ ప్రభం జనాన్ని కూటమి పార్టీలు బంగాళాఖా తంలో కలిసిపోవడం ఖాయమన్నారు. ఆయా గ్రామాలలో వైఎస్ఆర్సిపి శ్రేణు లకు ప్రజలు బ్రమృతం పట్టడం విశేషం. సంక్షేమ రథసారథి జగనన్న మేము తప్పకుండా గెలిపిం చుకుంటామని, అలాగే పుట్టపర్తి అభివృద్ధి సాధకుడు, పేదల పెన్నిధి దుద్ది కుంట శ్రీధర్ రెడ్డి మా గుం డెల్లో పెట్టుకుని అఖండ మెజార్టీతో గెలిపిస్తామని ఓటర్లు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పొ ట్టా పురుషోత్తం రెడ్డి, ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి శివశం కర్ రెడ్డి, వైయస్సార్సీపి మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, సర్పంచ్ లు శ్రీధర్ రెడ్డి, మోహన్ రెడ్డి ఎంపీ టీసీలు నారాయణ, శ్రీరాములు, వైయ స్సార్ సిపి నాయకులు లోకేశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, నాగరాజు, లక్ష్మీ నరసప్ప,కృష్ణారెడ్డి,భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయ కులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టీడిబీ నిర్ణయం ఉపసంహరించుకోవాలి

**-ఏబిఏపీ రాష్ట్ర అధ్యక్షులు హరిప్రసాద్**

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : శబరిమలలోని స్పాట్ బుకింగ్ సదుపా యాన్ని నిలిపివేసేం దుకు ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా ప్రతి రోజు ఎనభై వేల(80వేల భక్తులకు)మందిని పరి మితం చేసిన తిరు వాంకూర్ దేవ్‌స్వామ్ బోర్డు (టీడీపీ)చర్యపై నిరసనలు వ్యక్తమ వుతున్నాయని(శ్రీసత్యసాయిజిల్లా నల్లమాడ మండలానికి చెందిన) అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షులు హరిప్రసాద్ బెల్లపు సోమవారం ఓప్రక టనలో పేర్కొన్నారు. కేరళ పోలీసులు గతంలో ప్రవేశపెట్టిన వర్చువల్ క్యూ సిస్ట మ్‌ను గత ఏడాది టీడి బీ స్వాధీనం చేసుకుం దని,ఇది టీడిబీ, కేరళ పోలీసుల మధ్య చాలా అపార్థాన్ని సృష్టించిందని,ఇది 12 నుండి 18 గంటల పాటు వేచి ఉండే అయ్యప్ప భక్తులకు చాలా ఇబ్బందులకు గురి చేసిందని,ఇది వర్చువల్ క్యూ సిస్టమ్ యొక్క ఉద్దేశ్యాన్నే దెబ్బతీసిందని, అంతేకాకుండా కొండ ప్రాంతంలో క్యూలో ఉన్నప్పుడు ఆహా రం,నీరు కూర్చోవ డానికి స్థలం తదితర సౌకర్యాలు లేకపో వడంతో వృద్ధులు, పిల్లలు,వృద్ధ మహిళ భక్తులు ఎదుర్కొం టున్న కష్టాలు చాలా అధికంగా ఉన్నా యని,తిరుపతి క్యూ వ్యవస్థను శబరిమల తో పోల్చడం హాస్యా స్పదంగా ఉందన్నారు.

తిరుపతిలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాల బోర్డులు అందజేస్తున్నాయని,క్యూలైన్లలో నిలబడిన భక్తులకు ఆహారం, నీరు,మరుగుదొడ్లు పిల్లలకు పాలు మొదలైన సదు పాయాలు తితిదే కల్పిస్తున్నాయని,కానీ శబరిమలలో నీరు కూడా ఇవ్వడానికి వ్యవస్థ లేదని, ఇలాంటి పరిస్థితుల్లో మండల మకరవిల్లకు పండుగ మూడు నెలల ముందు స్లాట్‌లు తెరవడం, స్పాట్ బుకింగ్ లేకుండా చేయడం వంటి తాజా ప్రకటన రహస్య ఎజెండాతో కూడిన వ్యూహంగా కనిపి స్తుందని ఆయన సందేహం వ్యక్తం చేశారు.ఏలాంటి అధ్యయనం లేకుండా గురుస్వాములతో చర్చ లేకుండా ఈ తుగ్లక్ రాజ్ నిర్ణయాలను ఎవరు అంగీకరించరని,ఈ విధానం మొత్తం వాతావరణాన్ని పాడుచేసి మరో శబరిమల రక్షణ ప్రచారానికి దారి తీస్తుందని,శబరిమల వర్చువల్ క్యూ సిస్టమ్‌ను ప్రవేశపెట్టకముందే శబరిమలలో భారీ సంఖ్యలో రద్దీని చూసిందని,అయ్యప్ప భక్తులకు పెద్దగా ఇబ్బందులు లేకుండా అంతా బాగానే జరిగిందని,ఈ కొత్త నిర్ణయం వినాశకరమైన మార్గాలను తీసుకు రాబోతుండగా,తక్షణమే ఉపసంహ రించుకోవాల్సిన అవసరం ఉందని,క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై ఒక నిర్ణయానికి రావడానికి దక్షిణాది రాష్ట్రాలలో కొన్ని సమావేశాలు నిర్వహించి,శబరి యాత్రకు సంబంధించి ఏకాభిప్రాయానికిఅందరితోనూ చర్చించి శాస్త్రీయ అధ్యయనం జరపాలని టీడిబీని అభ్యర్థించారని ఆయన ఈసందర్భంగా తెలిపారు.



## ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి గెలుపు కోసం నాయకుల ప్రచారం

నల్లమాడ, మేజర్ న్యూస్ :పుట్టపర్తి ఎమ్మెల్యే ప్రస్తుత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మె ల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గెలుపు కోసం వైఎస్ఆర్సిపి నాయకులు ప్రచార కార్యక్ర మాన్ని ముమ్మరంగా కొనసా గిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. మరోసారి వైసీపీ ప్రభుత్వం వస్తే ప్రభుత్వం చేస్తున్న పథకాల తో పాటు మరింత మెరుగ్గా పథకాలు రూపొందించడం జరిగిందని వాటిని అర్హులైన కుటుంబానికి అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి కార్యదర్శి టిడి కేశవరెడ్డి ,బిసి సంఘం జిల్లా అధ్యక్షులు పోరాకల రమణ , పాత బాలాజీ పాఠశాల కరస్పాం డెంట్ వెంకట రెడ్డి, మాజీ కన్వీనర్ రామాం జనేయులు, ఎస్ టి సెల్ హిందూపురం పార్లమెంటు నాయ కులు కుల్లాయప్ప నాయక్, మహిళా నాయకురాలు మోదీ నమ్మ పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం




నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలపరిధిలోని తలమర్లవాండ్ల పల్లీ పంచాయతీ యందు వైఎస్ఆర్సీపీ నాయ కులు ఎమ్మెల్యే, ఎంపీ, అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు ప్రచారం నిర్వహిం చారు. ఇంటింటా కలి య తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయా లని కోరారు.పలువురు నాయకులు మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో నే అబివృద్ధి, సంక్షేమం, ఉపాధి, పథకాలు అమలు, ఫించన్ పెంపు, ఆరోగ్య శ్రీ, తో పాటు సొంత గ్రామాల్లోనే సేవలు అందేలా చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. నిరంతరం ప్రజలకి మేలు చేస్తున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రతి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి , వేయించా లన్నారు. సీనియర్ నాయకులు కల్లి పల్లి శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు పటాన్ బావాఖాన్, జిల్లా వ్యవసాయ సంఘం నాయకులు శ్రీధర్ రెడ్డి, తనకల్లు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగ భూషణం, మంజునాథ్, బందార్ల పల్లి శ్రీనివాసులు చెన్న క్రిష్ణ, చిన్న పలోళ్ళపల్లి హరి, కరీం, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే సామాజిక న్యాయం..

### - సర్పంచ్ పంచరత్నమ్మ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సామాజిక న్యాయం జరుగు తుందని నల్లచెరువు మేజర్ పంచాయతి సర్పంచ్ పంచరత్నమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోనీ రైల్వే స్టేషన్ రోడ్డు, నల్లగుట్ట, వెంచేర్, విజయ లక్ష్మికాలనీ, పంతులచెరువు, బజారు, బిసి కాలనీ, బావసాబ్ విధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయా లని ప్రజలను కోరారు. ఇంటింటా కలియ తిరుగుతూ కరప త్రాలను అంద జేస్తూ ప్రభుత్వం వలన పొందిన లబ్దిని వివారించారు.రాష్ట్ర పాల ఏకీల డైరెక్టర్ దశరథ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి తోనే సాధ్యం అని, ఇచ్చిన హామీల లో అన్నింటిని అమలు చేసి ఓటు అడుగు తున్న ఘనత మన ముఖ్యమంత్రిదన్నారు. నవరత్నాలు ద్వారా కుల, మత, పార్టీ బేధాభిప్రాయాలు లేకుండా నేరుగా వారికి లబ్ధి చేకూర్చిన ఘనత మన ముఖ్యమంత్రి దన్నారు. వ్యవ సాయ కమిటీ సలహా చైర్మన్ తాటిచేర్ల ముస్తఫా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ముఖ్యంగా పాలన సాగించిన జగనన్న ను కలిసి కట్టుగా మల్లి ముఖ్య మంత్రినీ చెసుకో వాలన్నారు. జిల్లా మైనార్టీ నాయ కులు నజీర్ మాట్లా డుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అశాయలతో పరిపాలన సాగించిన ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి తో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ డీ.భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి రామాంజీ, సుమియారఫీ, సూర్య నారాయణ రెడ్డి, హనుమంతు రెడ్డి, శేఖర్ రెడ్డి, అలి సాబ్, మహమ్మద్ వలి, బాబ్జాన్, సుబ్బిరెడ్డి, కృష్ణమూర్తి, డిసెంట్ బావాజీ, పవన్ తదితరులు కార్య కర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# FORMAT C-1

(for candidate to publish in Newspapers ,TV)

## DECLARATION ABOUT CRIMINAL CASES

**(As per the judgment dated 25th September, 2018, of Hon'ble supreme court in W.P.(Civil) No. 536 of 2011 (Public interest foundation & ors.Vs. Union of India & Anr.)**

Name and address of candidate: **G. LAKSHMINARAYANA, S/o Late G. Chalapathi, aged about 60 years, resident of D.No.: 9-1-58-30, Panduranga Nagar, Hindupur Town, erstwhile District of Anantapuram, now Sri Sathya Sai District, A.P.**

Name of political party : **TELUGU DESAM PARTY**

Name of Election : **HOUSE OF PEOPLE GENERAL ELECTIONS FOR THE STATE OF ANDHRAPRADESH**

Name of Constituency : **19-ANANTAPURAM PARLIAMENTARY CONSTITUENCY**

I **G. LAKSHMINARAYANA** (Name of Candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A). Pending Criminal Cases

| Sl. No | Name of Court | Case No. and Dated | Status of Case(S) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Not applicable | Cr.No.208/2023 of Hindupur Rural P.S | Pending investigation | Sections 143, 341, 188 R/W 34 IPC |
| 2 | Not applicable | Cr.No.223/2023 of Hindupur II | Pending investigation | Sections 341, 188 R/W 34 IPC |
| 3 | Not applicable | Cr.No.247/2023 of Kadiri Town P.S | Pending investigation | Sections 341, 188 R/W 34 IPC |
| 4 | Not applicable | Cr.No.328/2023 of Hindupur-I Town P.S. | Pending investigation | Sections 341, 188 R/W 34 IPC |
| 5 | Not applicable | Cr.No.339/2023 of Hindupur-I Town P.S | Pending investigation | Wrongful restraint. disobedience to order duly promulgated by public servant with common intention |
| 6 | Principal Junior Civil Judge cum Judicial Magistrate of First class, Hindupur | C.C.No. 1213/2022, | Posted to 04-07-2024 for summons | sections 341, 188 R/W 34 IPC and section 51(b) of DMA-2005 |
| 7 | Principal Junior Civil Judge cum Judicial Magistrate of First | C.C.No. 1172/2023 | Posted to 06-05-2024 for summons | sections 341, 353 R/W 34 IPC |
| 8 | Not applicable | Cr.No.17/2022 of Kadiri Town P.S. | Pending investigation | sections 341, 188 R/W 34 IPC |

(B) Details About cases of conviction of criminal offences

| S.No. Date(s) | Name of Court & of order(s) | Description of office(s) & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| N/A | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

**Sd/- G. Lakshminarayana**
**CANDIDATE OF TELUGU DESAM PARTY,**
**19-ANANTAPURAM PARLIAMENTARY CONSTITUENCY**

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

## – బ్రహ్మరథం పడుతున్న నియోజకవర్గ ప్రజలు

తనకల్లు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో సంక్షే మాభివృద్దే లక్ష్యంగా పాలనను కొనసా గిస్తున్న సీఎం జగనన్న నిరుపేదల కోసం విడుదల చేసిన మేని ఫెస్టోను చూసి రాష్ట్ర ప్రజలు మమ్మల్ని మరింతగా ఆదరిస్తూ హారతులు పట్టి పూలమాలలు వేసి స్వాగతిస్తూ.. బ్రహ్మ రథం పడుతున్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ పేర్కొ న్నారు. సోమవారం తనకళ్లు మండల పరిధిలోని టీ. సదుం గ్రామంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లను ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట కు కట్టుబడి 99 శాతం హామీలను నెర వేర్చిన సీఎం జగన న్నను చూసి ప్రతి ఒక్కరూ మాకు బ్రహ్మ రథం పడుతున్నారు. నిరుపేదలకు మంచి చేయాలనే ఆలోచనతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే జగన న్నకు, మేనిఫెస్టోని మాయం చేసే చంద్ర బాబుకు మ ధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. కదిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం నాకు కల్పిం చడానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని తెలిపారు. అమలుకు ఏమాత్రం సాధ్యం కాని కూటమి సభ్యులు విడుదల చేసిన మేనిఫెస్టోను నమ్మి ఎవరు మోస పోవద్దన్నారు. కదిరి



నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు, హిందూపురం పార్ల మెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయ శాంతమ్మ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మమ్మల్ని అత్యధిక మెజారి టీతో గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో అసెంబ్లీ ఎన్నికలు ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, మాజీ సమన్వయకర్త ఎస్ఎం డీ ఇస్మాయిల్, యువ వ్యాపార వేత్త ఎం.జి రెడ్డి, కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ సుజాత, చిన్నపరెడ్డి, ఎంపీటీసీ హిమాదర్ రెడ్డి స్థానిక నాయకులు, జనార్దన్ రెడ్డి, మోహన, మధుసూదన్ రెడ్డి, రమణా రెడ్డి ,శివారెడ్డి రెడ్డి, పీరా గౌస్, రియాజ్ ,రేవంత్ రెడ్డి ,ఆనంద్ రెడ్డి, రాజారెడ్డి ,సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ శ్రీనివాసులు, మండ్లిపల్లి రామ్మోహన, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 6301107116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, అమరాపురం

# ఓటమి భయంతోనే టీడీపీ భౌతిక దాడులు : ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి

## – దాడి ఘటనలు పునరావృతమైతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** టిడిపికి ఓటమి భయం పట్టుకుందని అందుకే మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వైసీపీ కార్యకర్తలపై భౌతిక దాడులు చేయిస్తున్నట్టు ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్తచెరువు మండలం బండ్లపల్లి పంచాయతీ విరుపా పురంలో వైసిపి కార్యకర్తలపై టిడిపి కార్యకర్తలు దాడి చేసిన ఘటనకు సంబంధించి బాధితులతో కలిసి ఎస్పీ మాధవరెడ్డిని కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.
ప్రశాంతమైన పుట్టపర్తిలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విష సంస్కృతి తీసుకొస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువుకునే అమ్మాయి





ట్యూషన్ కి వెళ్తుంటే రావద్దని చెప్పడం దుర్మార్గమ న్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతమైతే ఎన్నికల వరకు నేను ప్రశాంతంగా ఉంటానని జూన్ 5వ తారీఖు నుంచి పల్లె రఘునాథ్ రెడ్డి కి ఎమ్మెల్యే అంటే ఏంటో చూపిస్తానని హెచ్చరించారు. బండ్లపల్లి పంచాయతీ నుంచి టిడిపి ఓటమి ఖరారు అవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం స్వాధీనం

## – ఇరువురిపై కేసు నమోదు... సీఐ యతేంద్ర

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహించిన దాడు లలో అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల నుండి సుమారు 15750 రూపాయలు విలువ చేసి 105 మద్యం బాటలను స్వాధీనం చేసుకున్నట్లు సోమ వారం పట్టణ సీఐ యతేంద్ర తెలి పారు. బుక్కపట్నం మండలం గోపాలపురానికి చెంది న నవీన్ నాయక్ నుండి 8250 విలువ చేసే 55 మద్యం బాటిళ్లు, బుక్క పట్నం మండలం పాముదుర్తి చెందిన షేక్ జావిద్ నుండి 7500 విలువచేసే 50 మద్యం బాటిలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. నాటు సారా తయారీ విక్రయాలు, రవాణా, అలాగే అక్రమ మద్యం తరలించినా విక్రయిం చిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఉండాలి..

## – హింసాత్మకమైన ఘటనలు సమర్థవంతంగా ఎదుర్కోవాలి – పోలీసుల హ్యాండ్ బుక్ విడుదల చేసిన ఎస్పీ మాధవ్ రెడ్డి

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : ఎన్నికల నియమావళి పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని హింసాత్మకమైన సంఘటనలు సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా పోలీసులు ఉండాలని జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్పీ చాంబర్లో , జిల్లా అదనపు ఎస్పీ డిఎస్పీలతో కలిసి ఎన్నికల సమయంలో పోలీసులు తీసుకోవలసిన జాగ్రత్తలు హ్యాండ్ బుక్ రూపంలో నూతనంగా తయారుచేసిన, పోలీస్ హ్యాండ్ బుక్ ను సోమవారం జిల్లా ఎస్పీ విడుదల చేశారు.ఎన్నికలలో సమయంలో పోలీసులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఈ హ్యాండ్ బుక్ రూపంలో పొందపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ, 2024 సాధారణ ఎన్నికలు జరుగును నేపథ్యంలో, హింసాత్మక మైనా చర్యల ద్వారా ఎన్నికల నిర్వహ ణకు వివాదం కలిగించాలనుకున్న అసాంఘిక శక్తుల ఆగడాలను చాకచక్యంగా తిప్పుకొట్టాలని ప్రశాంతం గా ఎన్నికల నిర్వహించడంలో పోలీస్ పాత్ర కీలకమైం దన్నారు. ఈ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ



సంఘటనలకు తావు లేకుండా సమిష్టిగా పోలీస్ పాత్ర పోషించాలన్నారు. ఎన్నికలు దేశ భవిష్యత్తుకు ఎంతో కీలకమైనవని , ప్రజలు తమ ఓటు హక్కు ను స్వేచ్ఛగా వేసుకునే విధంగా వారిలో ఆత్మ స్థైరాన్ని నింపాలన్నారు. ఎన్నికలు శాంతియుత వాతావరణం లో జరిగే విధంగా పోలీస్ యంత్రాంగం కీలకంగా ఉండాలని, పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్ వద్ద బందోబస్తు డ్యూటీలపై పోలీసులు, అధికారులు తమ యొక్క విధులు తదితర వంటి ఎన్నికల నియమా వళిలను ఈ హ్యాండ్ బుక్ ద్వారా పోలీసులకు తెలియ జేశారు. ప్రతి ఒక్కరూ వీటిని తప్పకుండా అమలు పరిచి ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగే విధంగా చూడాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్. విష్ణువు , డిఎస్పీలు వాసుదేవన్ ,శ్రీలత, కంజక్షన్, శ్రీనివాసులు, బాజీ జాన్ సైదా, శ్రీనివాసరావు, ఎస్బి సిఐ ,బాలసుబ్రమణ్యం రెడ్డి , ఎలక్షన్ సెల్ సీఐ విక్రమ్ , ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఈశ్వరమ్మ వర్ధంతి

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : సత్యసాయి మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణం లోని సమాధి రోడ్డులో గల ఈశ్వరమ్మ సమాధి వద్ద సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. సత్యసాయి మేనేజింగ్ ట్రస్ట్ సభ్యులు ఆర్ జె రత్నాకర్ కుటుంబ సభ్యులతో కలిసి ఈశ్వరమ్మ సమాధి వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ప్రతి ఏటా సత్యసాయి భక్తులతో పాటు ట్రస్టు సభ్యులు ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడం ఆనవాయితిగా వస్తోంది. ఈ సందర్భంగా భక్తులు భజనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చక్రవర్తి తో పాటు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు



# రేపు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో... మాదిగల ఆత్మీయ సభ

## నియోజకవర్గ వ్యాప్తంగా మాదిగలు తరలిరావాలని పిలుపు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రేపు (ఈ నెల 8వ తేదీ బుధవారం) జయహో మాదిగ ఆత్మీయ సభ జరగనున్నట్లు పోరాట సమితి ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని గాంధీ హరిజన హాస్టల్ వేదికగా జయహో మాదిగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జయహో మాదిగ ఆత్మీయ సమావేశం ఉదయం పదిగంటల నుంచి రెండు గంటల వరకు జరుపుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు వై. కె విశ్వనాథ్, ఎమ్మార్పీఎస్ మాజీ నాయకురాలు సరస్వతమ్మ, రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు సామ్రాట్, జిల్లా అధ్యక్షులు మధు మాదిగ, శ్రీహరి గోపాల్ హాజరవుతున్నట్లు తెలిపారు. భారీ ఎత్తున మాదిగలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని లత్తవరం చంద్రశేఖర్, సోమశేఖర్, ఎల్లప్ప, గుడిసెల రాజేష్, సాకె బి. రమేష్, మీనుగ మధు, మోపిడి వన్నూరు స్వామి, కృష్ణ, ఆమిద్యాల నారాయణస్వామి, వ్యాసాపురం రంగయ్య తదితరులు పిలుపునిచ్చారు.




# శ్రీ మాతృశ్రీ వృద్ధా శ్రమంలో కడపల శ్రీకాంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**అమడగూరు, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని గాజుల పల్లి సమీ పంలో ఉన్న శ్రీ మాతృ శ్రీ వృద్ధాశ్ర మంలో సోమవారం తనకల్లు మండ లం కడపల వాండ్లపల్లి గ్రామానికి చెందిన కడపల శివ గంగిరెడ్డి కుమారుడు యువ పారిశ్రామిక వేత్త కడపల శ్రీకాంత్ రెడ్డి పుట్టినరోజు వేడు కలు ఘనంగా నిర్వ హించారు. తొలుత వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వ హించారు. అనంతరం వృద్ధులకు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. వృద్ధుల సంక్షేమం కోసం యువ పారి శ్రామికవేత్త కడపల శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాకురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ యువ పరిశ్రమకు వేత్త కడపల శ్రీకాంత్ రెడ్డి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపు కోవాలని ఆమె ఆకాం క్షించారు. వృద్ధాశ్ర మానికి, వృద్ధుల సంక్షేమానికి ఆర్థిక సాయం అందించిన శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు గుమ్మల ధర్మారెడ్డి, కొట్టువారిపల్లి సర్పంచ్ ఆదికేశవల నాయుడు, వైయస్సార్ సిపి నాయకులు ఎర్రగుండ్ల కొండారెడ్డి, ఇందుకూరి రామ్మోహన్ రెడ్డి, పొలం మంజునాథ్ రెడ్డి, ఆమడగూరు ఉప సర్పంచ్ రామాంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ నవీన్, ప్రభాకర, వృద్ధులు పాల్గొన్నారు.

# టిడిపితోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యం..

**నల్లమాడ, మేజర్ న్యూస్:**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజనులు అభివృద్ధి చెందాలంటే ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని గిరిజన విద్యార్థి హక్కుల పోరాట సమితి తాపక అధ్యక్షులు రాంప్రసాద్ నాయక్ తెలి పారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ గిరిజనుల విద్యార్థుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించి వారి అభ్యున్నతి ధ్యేయంగా మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎంత కృషి చేశారని మళ్ళీ టిడిపి ప్రభుత్వం వస్తే గిరిజనులు ఆదుకోవడం జరు గుతుందన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థు లకు బెస్ట్ అవైలబుల్ అవార్డులు సైతం అందించడం జరిగింద న్నారు. గిరిజనుల సంక్షేమం కోసం కృషి చేసే టిడిపిని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే మళ్లీ గిరిజనుల సంక్షేమం కోసం పాటు పడతారని అందు కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

## రాబోయేవి మంచి రోజులు.. మన రోడ్లు బాగు చేసుకుందాం

## విద్యార్థి ఐక్యవేదిక అధ్యక్షులు టిపి రామన్న



**శెట్టూరు/కంబదూర్ మేజర్ న్యూస్ :** కంబదూరు మండల కేంద్రం నందు సోమవారం విద్యార్థి ఐక్యవేదిక అధ్యక్షులు టిపి రామన్న ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని గ్రామాలు కన్పిస్తున్నాయి. ఇప్పుడేమో వైసీపీ మేనిఫెస్టో అంటూ ఒక పాంప్లెట్ పంచుతున్నారు. అందులో ముఖ్యమంత్రి బొమ్మ, వాళ్ళ నాన్న బొమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మలు తప్ప అందులో ఏమిలేదు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి జరగాలంటే ముందుగా రోడ్లు బాగుచేసుకోవాలన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే, మంత్రి ఉషాశ్రీ, ఎంపీ రంగయ్య లకు కనీసం గ్రామాలకు రహదారులు కూడా చేయించలేదంటే ఎంత దౌర్భాగ్యమో అర్థం చేసుకోవాలి. టీడీపీ ప్రభుత్వంలో సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ కానుకలు ఇచ్చి ప్రజలు సంతోషంగా పండుగలు చేసుకునేలా చూసారు. ఇప్పుడు అమ్మవడి అంటూ ఇస్తూ నాన్న బుడ్డితో వెనక్కి లాక్కుంటూ సామాన్య ప్రజలను అందాకారంలోకి నెట్టేసాడని రాబోయే రోజుల్లో ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం పాటు పడే తెలుగుదేశం పార్టీకి ఓటేయ్యాలని అభ్యర్థించారు. మే 13న ఉదయమె పోలింగ్ బూతుకు వెళ్లి మీ ఓటు వేయాలని, మన ముందున్న లక్ష్యం తెలుగుదేశం పార్టీని అధికారం లోకి తీసుకువచ్చి చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిని చేసుకుందాం. ఆయన వస్తే మనకు అభివృద్ధి, సంక్షేమం రెండు అందుతాయని తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా వాటిని పరిష్కరిస్తాం. అందుకు మే 13న ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

# కామ్రేడ్ అరుణోదయ రామారావు ఆశయాలను కొనసాగిద్దాం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం పట్టణంలో సోమ వారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో కామ్రేడ్ అరుణోదయ రామారావు ఐదవ వర్ధంతి కార్యక్రమాన్ని సాయంకాలం కృష్ణ కళామందిర్ నుండి టవర్ క్లాక్ వరకు ర్యాలీగా కొనసాగి నినాదాలు చేసుకుంటూ అక్కడ కామ్రేడ్ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎసు రత్నం, జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ కామ్రేడ్ అరుణోదయ రామారావు మరణించి నేటికి ఐదు సంవత్సరాలు అవుతున్నదని అయినా ఆయన పేద ప్రజలలో సజీవంగా కొనసాగుతున్నారని ఆయన రాజ్య హింసకు, బూటకపు ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా, పేదలకు సంబంధించిన అనేక సమస్యల మీద వేలాది పాటలు పాడి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయినారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకత్వం లో జరిగిన విప్లవ ఉద్యమంలో మరణించే వరకు కొనసాగి తన నిబద్ధతను నిలుపుకున్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించడా నికి ముందుకు రావాలని పిలుపునిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు ఎర్రిస్వామి, దావీద్, సాంబ, నాగరాజు, రామిరెడ్డి, కుళ్లాయప్ప, రామాంజనేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే భవిష్యత్తు - ఎన్నికల ప్రచారంలో నందమూరి అభిమానులు

## - తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : నియోజకవర్గం అభివృద్ధి కోసం హిందూపురం ఎమ్మెల్యే బాలయ్య అహర్నిశలు శ్రమిస్తున్నారని చిలమ త్తూరు నందమూరి అభిమానులు పేర్కొన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే యువతకు పరిశ్రమలను తీసుకొచ్చి ఉపాధి అవకాశం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. సోమవారం చిలమత్తూరు మండల లో ఎన్నికల ప్రచార నిర్వహించారు. వీధి వీధిలో జై బాల య్య, జై బాలయ్య అంటూ హారతిలు ఇచ్చి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భ ముగా వ్యక్తులు మాట్లాడుతూ లేపాక్షి హబ్ 8,844 ఎకరాల పొలం వృథాగా ఉన్నాయి. వాటిని తీసుకొని అనేక కంపెనీలు తీసుకురావచ్చున్నారు. పెనుకొం డలోని కియా ఫ్యాక్టరీ మన ప్రభుత్వంలోనే ఇది సాధ్యం కావడం జరిగింది అన్నారు. ప్రస్తుత ప్రభు త్వం ప్రజలపై మోయలేని భారం పెట్టింధన్నారు. టీడీపీ హయాంలోనే చిలమత్తూరు మండలములోని గ్రామ గ్రామానికి తారు రోడ్లు వేశారు. రూ.2లకే 20 లీటర్ల శుద్ధ జల నీటిని అందించేవారున్నారు. ప్రజలు తమ ఓటునే ఆయుధంగా భావించి మీ అమూల్యమైన రెండు ఓట్లను ఎమ్మెల్యే అభ్యర్థి నంద మూరి బాలకృష్ణ,పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథి కి వేయాలని సూచించారు. జరుగుతున్న ఎన్నికల ప్రచారం లో మహిళలు హారతులు ఇచ్చి బ్రహ్మ రథం పడుతున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మండల కన్వీనర్ రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అంజనప్ప, అశ్వతప,, నందిషప్ప, రాము, నాగరాజు యాదవ్, ముద్దన్న, నారాయణస్వామి, ఆదినారాయణ, నాగరాజు స్వామి, నాగరాజు, చౌడప్ప, గంగాధరప్ప, బిజెపి, జనసేనా, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# నగరంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సమీపంలో ఉన్న బాల విహార్ వద్ద గుర్తుతెలియని (50) వ్యక్తి మృతి చెందాడు. ఆదివారం అర్ధరాత్రి తుదిశ్వాసలో కొట్టుమిట్టాడుతుండగా గమనించిన స్థానికులు అతనికి నీటిని అందించారు. అయినప్పటికీ అతను కొట్టుమి ట్టాడు తూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. విషయాన్ని మున్సిపల్ అధికారులకు తెలియజేసిన మధ్యాహ్నం వరకు ఎవరు రాలేదంటూ స్థానికులు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.

## నిందితులను అరెస్టు చేయాలి

### - విహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలానికి చెందిన మానసిక వికలాంగురాలు ఒంటరిగ ఉన్న విషయం గమనించి కొంతమంది వికలాంగురాలిపై విచక్షణ రహితంగ అత్యాచారం చేసి అక్కడి నుండి ఆ దుండగులు పారిపోవడం జరిగిందని, అలాంటి మానవ మృగాలను తక్షణమే పోలీసులు గుర్తించి వారిని అరెస్టు చేసి వికలాంగుల యాక్ట్ తో పాటు ఫోక్స్ చట్టం పరిధిలో కేసు నమోదు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూబాధితురాలికి ఆమె తల్లిదండ్రులకు రక్షణ కల్పించాలని అత్యాచారయత్నానికి పాల్పడిన నిందితులు ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలని లేదంటే సంబంధిత పోలీస్ స్టేషన్ ముందు బాధితులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## భక్తి శ్రద్దలతో అక్కల్ కోట మహారాజ్ ఆరాధన ఉత్సవాలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో హెచ్ఎల్సీ కాలనీలోని వలి స్వామి ఆశ్రమంలో స్వామి సమర్ధ అక్కలకోట మహారాజ్ 146వ ఆరాధన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత ఉదయం నగర సంకీర్తన, సుంకేసుల సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో మహాగణపతి పూజ, రుద్రాభిషేకాలను నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల తో దత్త వ్రతము ఆచరించారు. కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి కుంకుమార్చన భక్తులు చేయించారు. స్వామి వారి ఆరాధన స్వామికి అధిక సంఖ్యలో భక్తులు ఆశ్రమానికి విచ్చేసి స్వామివారి ప్రసాదం స్వీకరించారు. సాయంత్రం స్వామివారి చిత్రపటం తో గ్రామోత్సవాన్ని కన్నుల పండగ నిర్వహించారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు విజయకుమార్ జై చంద్ర రెడ్డి ఉమామహేశ్వర్ కొండారెడ్డి నాగరాజు శేషు శర్మ చలపతి రెడ్డి, లతా జయలక్ష్మి శివమ్మ,నాగరత్నమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు

# చంద్రబాబుతోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యం

### - ఎస్టీ సెల్ మండల నాయకులు

తనకల్లు, మేజర్ న్యూస్ : ప్రతి గిరిజన తండా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవ శ్యకత ఎంతో ఉందని ఎస్టీ సెల్ నాయకులు పేర్కొన్నారు. సోమ వారం మండల పరిధి లోని గేమే నాయక్ తాండ, పోమే నాయక్ తండా, గద్దల బండ తండా, రతినే నాయక్ తండ, పంచాయతీలో ఇంటింటికి తిరుగుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిం చుకోవాలని ఓటర్లను కోరారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ తండాలలో వెలుగులు నింపా లన్నదే చంద్రబాబు ఉద్దేశం అన్నారు. గిరిజన సోదరులు ఓట్లతో గద్దెనెక్కిన వైకాపా ప్రభుత్వం నేడు గిరిజనులపై దమనకాండ సాగిస్తున్నదన్నారు. స్వతంత్రం వచ్చాక ఎస్సీ ఎస్టీలకు అమలు అవుతున్న అనేక పథకాలను రద్దు చేసిన ప్రభుత్వం వైకాపాయే అన్నారు. గిరిజనులకు 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చి గిరిజనుల కాలనీలలో ఉండే వారికి తప్ప మిగిలిన వారికి ఇచ్చేది లేదని మాట తప్పి సబ్సిడీ వర్తింపజేయక పోవడము దళిత గిరిజన ప్రజలకు మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో దళిత గిరిజనులకు అమలు చేసిన 27 పథకాలు రద్దు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలన్నిటిని తుంగలో తొక్కాల న్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారన్నారు. అంతేకాకుండా



ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం లోని సెక్షన్ తొలగిం చాలని చూస్తే వాటిని యధాతథంగా ఉండా లని అసెంబ్లీలో చంద్ర బాబు నాయుడు తీర్మానం ప్రవేశపెడితే అసెంబ్లీ నుండి బయ టికి వెళ్లిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. మండలంలోని 33 తండాలోని గిరిజనులు ఆలోచించి మన అంద రికీ సుపరిపాలన అందించే తెలుగుదేశం పార్టీని పట్టం కట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గేమే నాయక్ తాండ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాంతమ్మ, మండల ఎస్టీ సెల్ శంకర్ నాయక్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జయ కుమార్ నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీరాములు నాయక్, ఉత్తన్న నాయక్, బూతు కన్వీనర్ బాలాజీ నాయక్, రమ ణ నాయక్, నాగ భూషణ్ నాయక్, ప్రభా కర్ నాయక్, సీనా నాయక్, హరినాయక్, రాజేష్ నాయక్, జనార్ధన్ నాయక్, దళిత నాయకులు యువకులు పాల్గొన్నారు.

### సాయిట్రస్ట్ ద్వారా నేత్రదానం చేసిన

# జొన్నలగడ్డ నాగరత్నమ్మ కుటుంబ సభ్యులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం మారుతీ నగర్ లో నివశిస్తున్నా విలేకరి జొన్నలగడ్డ జగదీశ్ మాతృమూర్తి జొన్నలగడ్డ నాగరత్నమ్మ (75 సం.) అనారోగ్యంతో మృతి చెందిగా ఈ విషయం తెలుసుకున్న సాయి ట్రస్ట్ సిబ్బంది మృతురాలి కుటుంబ సబ్యులను సంప్రదించి నేత్రదానం పై అవగాహనా కల్పించారు. అనంతరం సాయి ట్రస్ట్ ద్వార ఎల్.వి. ప్రసాద్ ఐ హాస్పిటల్ కు నేత్రదానం చేయుటకు వారు అంగీకరించారు. అనంతరం ఎల్.వి. ప్రసాద్ ఐ హాస్పిటల్ చెందినా ఆప్తమాలిక్ అసిస్టెంట్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రెండు నేత్రాలను సేకరించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ప్రశంస పత్రాన్ని అందచేయడం జరిగింది. నేత్రదానం చేయదలచిన వారు డా. విజయసాయి కుమార్ , ప్రెసిడెంట్ సాయి ట్రస్ట్, - 8712345520,9666756921 నందు సంప్రదించగలరు.



ఈ కార్యక్రమం లో అనంతపురం అర్బన్ ఎం.ఎల్.ఏ అనంత వెంకటరామిరెడ్డి, చంద్ర మహేష్ పాల్గొని నివాళులు అర్పించారు. మరియు సాయి ట్రస్ట్ సభ్యులు నారాయణ నాయక్ పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం టీడీపీకి రెండు కళ్లు లాంటివి

### - వైసీపీ వస్తే ప్రజా దోపిడీనే

### - ఎన్నికల ప్రచారంలో పల్లె కిషోర్ రెడ్డి

నల్లమాడ, మేజర్ న్యూస్ : అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీకి రెండు కళ్ళు లాంటివని టిడిపి యువనేత పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. వైసిపి వస్తే ప్రజా దోపిడీ తప్ప దని ఆయన ప్రజలను హెచ్చరించారు..ఈ ఎన్నికల్లో మీ అమూ ల్యమైన ఓటుతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్యాన్ రెక్కలు విరిచి టీడీపీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని టీడీపీ యువ నాయకుడు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డికి మద్దతుగా సోమవారం నల్లమాడ పంచాయతీ పరిధిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. యువ నాయకులు పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కి గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ బాణాసంచా కాల్చి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీడీపీ యువ నాయకుడు పల్లె కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో మళ్లీ వైఎ స్సార్ కాంగ్రెస్ ప్రభు త్వం వస్తే ప్రజల నడ్డి విరగడం ఖాయమని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజలకు అభివృద్ధి చేయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడిం చాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ప్రజా అభివృద్ధి చేసే తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ టీడీపి ఉమ్మడి కూట మి అభ్యర్థి పల్లె సింధూర, హిందూ పురం పార్లమెంటు టిడిపి ఉమ్మడి అభ్యర్థి పార్థసారథినీ అత్య ధిక మెజార్టీతో గెలి పించాలని కోరారు. చంద్రన్న



ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఉపాధి లభిస్తాయన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో అవినీతి పాలన రాజ్య మేలుతోందని వాటికి చమర గీతం పాడాలని ఆయన పిలుపుని చ్చారు. గత టిడిపి హయాంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేసిన అభివృద్ధి తప్పి తే, ప్రస్తుత వైసీపీఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్య మన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి వల్ల పుట్టపర్తి నియోజక వర్గానికి ప్రత్యేకంగా వచ్చింది మాత్రం వసూళ్ల సంస్కృతి అని గుర్తు చేశారు. ఇలాంటి సంస్కృతి పోవాలంటే టిడిపి అధికారంలోకి రావాలని మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని హొటల్లో అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన,బిజెపి నాయ కులు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.